# విధి నిర్వహణలో మరింత పారదర్శకత

- జవాబుదారీతనం కోసం శరీరానికి ధరించే కెమెరాలను ప్రవేశపెట్టిన రాచకొండ ట్రాఫిక్ పోలీసులు
- ఈ కెమెరాలు ప్రజలకు ట్రాఫిక్ సిబ్బందికి మధ్య నమ్మకం పెంచుతాయి
- సిపి జి.సుధీర్ బాబు ఐపిఎస్



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), డిసెంబర్ 30:** విధి నిర్వహణలో మరింత పారదర్శకత జవాబుదారీతనం కోసం ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో పారదర్శ కత పెంచేలా క్షేత్ర స్థాయిలో విధులు నిర్వర్తించే సిబ్బందిలో వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించడం కోసం రాచకొండ ట్రాఫిక్ పోలీసు సిబ్బంది శరీరం పై ధరించే కెమెరాలను ప్రవేశపెట్టినట్లు సిపి సుధీర్ బాబు ఐపిఎస్ తెలిపారు. సోమవారం నేరేడ్‌మెట్‌లోని రాచకొండ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో (50) శరీరానికి ధరించే కెమెరాలు రాచకొండ ట్రాఫిక్ విభాగపు సబ్-ఇన్‌స్పెక్టర్లు, ఇన్‌స్పెక్టర్‌లు వంటి ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్‌లకు సిపి జి.సుధీర్ బాబు ఐపిఎస్ చేతుల మీదుగా అందజేశారు.ఈ సంద్భంగా సిపి సుధీర్ బాబు ఐపిఎస్ మాట్లాడుతూ...ఈ కెమెరాలను అధికారులు విధి నిర్వహణలో ఉన్నప్పుడు ధరిస్తారనీ అన్నారు. తద్వారా ప్రజలతో వారి ప్రవర్తన పరస్పర చర్యలు రికార్డ్ అవుతూ ఉంటాయనీ పేర్కొన్నారు. ట్రాఫిక్ విభాగ పనితీరు ఆధునీకరించడానికి పోలీసులకు ప్రజలకు మధ్య విశ్వాసాన్ని పెంపొందించడానికి చేస్తున్న విశేష ప్రయత్నాలలో భాగంగా శరీరానికి ధరించే కెమెరాల పరిచయం ఒక మైలురాయి అని అన్నారు.రహదారి భద్రతను



మరింతగా పెంచడమే కాక ప్రజలు, పోలీసుల మధ్య పారదర్శక వ్యవస్థను మరింతగా పెంపొందించడానికి వీలైనంత ఎక్కువగా సాంకేతికతను ఉపయోగిస్తామని ఈ సందర్భంగా కమిషనర్ తెలిపారు.శరీరానికి ధరించే కెమెరాల వాడకం అధికారుల వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించడమే కాకుండా పోలీసు డిపార్ట్‌మెంట్‌పై ప్రజలకు నమ్మకం, విశ్వాసాన్ని పెంపొందిస్తుందని సిపి పేర్కొన్నారు.**ఈ విధానం ముఖ్య లక్ష్యం: పారదర్శకత జవాబుదారీతనం:** శరీరానికి ధరించే కెమెరాల ద్వారా ట్రాఫిక్ అధికారులు ప్రజల మధ్య జరిగే పరస్పర చర్యలు రికార్డ్ చేయబడి వివాదాలు ఫిర్యాదుల అవకాశం తగ్గుతుంది.**అధికారుల ప్రవర్తన మెరుగుపడుతుంది:** వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించడం ద్వారా,విధుల్లో ఉన్నప్పుడు అత్యున్నత ప్రమాణాల ప్రవర్తనకు కట్టుబడి ఉండేలా అధికారులను ఈ కెమెరాలు ప్రేరేపిస్తాయి.**మెరుగైన ప్రజా విశ్వాసం:** అధికారులు సిబ్బంది ప్రవర్తనా చర్యలు ఎప్పటికప్పుడు రికార్డు అవడం ద్వారా ప్రజలకు నమ్మకం పెరగడంతో పాటు



అధికారులతో ప్రజలు సంయమనంతో,సవ్యంగా వ్యవహరించేందుకు అవకాశం ఉంటుంది. **ఖచ్చితమైన సాక్ష్యాధారాల సేకరణ:** ట్రాఫిక్ ఉల్లంఘనలు, వివాదాలు లేదా పరిశోధనల విషయంలో రికార్డ్ చేయబడిన ఫుటేజ్ నమ్మదగిన సాక్ష్యంగా ఉపయోగపడుతుంది.ఈ విధంగా సిపి జి.సుధీర్ బాబు ఐపిఎస్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిసిపి ట్రాఫిక్ -II వి.శ్రీనివాసులు, డిసిపి ట్రాఫిక్ -1 ఎస్. మల్లా రెడ్డి,డిసిపి ఎస్ఓటి-I ఎ. రమణా రెడ్డి,డిసిపి ఎస్ఓటి -II కే.మురళీధర్, ఎస్. ప్రదీప్ బాబు, ఇన్స్పెక్టర్ ఈ చల్లాన్,రామ లక్ష్మణ రాజు, ఎస్ఎచ్ఓ-కుషాయిగూడ ట్రాఫిక్ పీఎస్, బి.నరసింహ,ఎస్ఎచ్ఓ-మల్కాజిగిరి ట్రాఫిక్ పీఎస్, ఇన్స్పెక్టర్లు,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు,సబ్-ఇన్స్పెక్టర్లు మరియు ఇతర ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకలు జరుపుకునే వారు జాగ్రత్తలు పాటించాలి

- వేడుకల పేరుతో ప్రజా జీవనానికి భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు
- తల్లిదండ్రులు మైనర్స్‌కు వాహనాలు ఇస్తే చట్టపరమైన చర్యలు తప్పవు
- ఆంగ్ల సంవత్సరం వేడుకలకు టపాసులు,డీజే లు నిషేధం
- మద్యం మత్తులో వాహనాలు నడిపి ప్రమాదాలు కొనితెచ్చుకోవద్దు
- మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవు
- మద్యం దుకాణాలను నిర్ణీత సమయంలో మూసి వేయాలి
- నిషేదిత డ్రగ్స్,గాంజా వంటి మత్తు పదార్థాలు విక్రయించిన,వినియోగించిన చర్యలు తీసుకుంటాం
- ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో పటిష్ట పోలీస్ బందోబస్త్ తో పెట్రోలింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), డిసెంబర్ 30:** నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకునే వారు జాగ్రత్తలు పాటించాలనీ, ప్రమాదాలకు దూరంగా ఉంటూ పిల్లలు పెద్దలు అందరూ వారి ఇండ్లలో ఉత్సవాలు జరుపుకోవాలనీ ఉప్పల్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ సిఐ ఎన్.ఎలక్షన్ రెడ్డి ప్రజలకు సూచించారు.అవాంఛనీయ సంఘటనలు జరగకుండ పోలీస్ శాఖ తరుపున భద్రత ఏర్పాట్లు చేయడం జరిగినది అని తెలిపారు.డిసెంబర్ 31 రాత్రి వేడుకలు, నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా పోలీస్ యంత్రాంగం మొత్తం ముఖ్యంగా పటిష్ఠమైన బందోబస్త్, నిత్యం పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందనీ తెలిపారు. పట్టణ, గ్రామీణా ప్రాంతాల్లోను డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీలు నిర్వహించబడుతాయని అన్నారు.అలాగే ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.**పోలీసుల సూచనలు నిబంధనలు:** నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసుకునే కార్యక్రమాలు రాత్రి 12:30 గంటల వరకు పూర్తి కావాలనీ సూచించారు.తర్వాత కొనసాగిస్తే చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు.పిల్లల పట్ల జాగ్రత్తలు పాటించాలనీ మైనర్స్ కు వాహనాలు ఇవ్వవద్దనీ హెచ్చరించారు.టపాసులు, డీజే లు నిషేధం అని అన్నారు.మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరం, వాహనాలు వేగంగా నడపవద్దు.రహదారులు బ్లాక్ చేసి ఉత్సవాలు చేయవద్దు.మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించేవద్దు.ఇల్లు, ప్రవేట్ ఆస్తులపై, వీధి దీపాల పై రాళ్లు వేయడం,అద్దాలను పగలగొట్టడం నేరం అని అన్నారు.ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం,శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.న్యూ ఇయర్ వేడుకలలో నిషేదిత డ్రగ్స్,గాంజా వంటి మత్తు పదార్థాలు విక్రయించిన, వినియోగించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు.మద్యం దుకాణాలను నిర్ణీత సమయంలో మూసి వేయాలనీ తెలిపారు.మైనర్లకు మద్యం అమ్మకూడదనీ సూచించారు.బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు పెడుతాం అని హెచ్చరించారు.ఈ నూతన సంవత్సర వేడుకుల



సందర్భంగా ఏర్పాటు చేసే ఎలాంటి కార్యక్రమాలకు నిర్వహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తు అనుమతులు తీసుకోవాలనీ తెలిపారు.న్యూ ఇయర్ అఫర్‌ల పేరిట సైబర్ నేరగాళ్లు ఆర్థిక నష్టం కలిగించే అవకాశం ఉన్నది కావున ఆన్లైన్ నందు,అపరిచితులతో వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ అకౌంట్ వివరాలు, పిన్ నెంబర్స్ ఇవ్వవద్దనీ తెలిపారు.అంక్షలను అతిక్రమిస్తే చర్యలు తప్పవు అని ఉప్పల్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ హెచ్చరించారు. అత్యవసర సమయంలో స్థానిక పోలీసు అధికారులకు, డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసు సేవలు ఉపయోగించుకోవాలనీ తెలిపారు.